క్లుప్తంగా

వైవీ సుబ్బారెడ్డిని కలిసిన పల్లెర్ల



వైవీ సుబ్బారెడ్డికి బోకే అందజేస్తున్న పల్లెర్ల నరసింహా రెడ్డి

మర్రిపూడి: తిరుమల, తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని వైఎస్సార్ సీపీ మాజీ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లెర్ల నరసింహారెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గురువారం కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ స్థాయి పార్టీ పరిస్థితులపై చర్చించారు.

వార్డుల్లో మౌలిక వసతులు



వార్డుల్లో పర్యటిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరిరూరల్: పట్టణంలోని అన్ని వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. మున్సిపాలిటీలోని 11వ వార్డులో, డ్రైవర్స్ కాలనీలో గురువారం చైర్మన్ గఫార్ పర్యటించారు. స్థానికులు రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీ, నీటి సమస్యలను చైర్మన గఫార్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రాధాన్యత ప్రకారం వార్డులోని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. మున్సిపల్ ఏఈ కోటేశ్వర రావు, ఎమ్యునిటీ సెక్రటరీ షంషీర్, ఎస్‌కే రాజా, మస్తాన్ కరీమ్, బాషా తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: క్రీడలు యువతలో ఐక్యత, పట్టుదలను, ఏకాగ్రత పెంపొందిస్తాయని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. బాక్స్ క్రికెట్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీల విజేతలకు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ గురువారం రాత్రి బహుమతులు అందజేశారు. పాతిరెడ్డి తిరుపతిరెడ్డి, విజేత టీం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలి



కేసుల వివరాల గురించి ఎస్సై ప్రేమ్ కుమార్‌ను అడిగి తెలుసుకుంటున్న సీఐ సోమశేఖర్

కొండపి: మండల కేంద్రమైన కొండపిలో ట్రాఫిక్‌పై పోలీసులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కొండపి సీఐ జి. సోమశేఖర్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ను గురువారం తనిఖీ చేశారు. అసాంఘిక కార్యక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కొండపి ఎస్సై బి.ప్రేమ్ కుమార్, ఏఎస్ఐ అంకారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పశుపోషకులు సూచనలు పాటించాలి

హనుమంతునిపాడు: గేదెలు, ఎద్దులు, దున్నలు, ఆవులను బాధ్యతా రహితంగా రోడ్ల పైకి వదల కుండా సంరక్షణ చేసుకోవాలని ఎస్సై మాధవరావు ఒక ప్రకటల్లో కోరారు. అవి ప్రమాదాలబారిన పడి చనిపోతున్నాయన్నారు.

లక్ష్మయ్యకు ఘన నివాళి

పీసీ పల్లి: స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో మెసెంజర్ గా పనిచేస్తున్న జడ లక్ష్మయ్య అకాల మరణం చాలా బాధాకరమని బ్యాంక్ మేనేజర్ వాసుదేవరావు అన్నారు. గురువారం ఆయన మృతదేహానికి బ్యాంకు సిబ్బంది నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

భైరవకోనకు పోటెత్తిన భక్తులు



భైరవకోన పూజల్లో ఈఓ, నాయకులు, భక్తులు

సీఎస్‌పురం(పామూరు): ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యాటక ప్రాంతం భైరవకోనకు గురువారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ డి.వంశీకృష్ణారెడ్డి, ముప్పాళ్ల శ్యాంసుందర్‌రాజు, ఆలయ మాజీ చైర్మన్ ముప్పాళ్ల వెంకట నరసరాజు, కె.వెంకట్రాజు, క్రిష్ణంరాజు, విక్రమ్‌రాజు, తిరుపతిరాజు, పవన్‌కుమార్, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

దుర్గంధం.. మురుగు



మాచవరంలోని మీ సేవ వద్ద మురుగు కాలువ పరిస్థితి



ఎస్సీ కాలనీకి వెళ్లే రోడ్డులో ప్లాస్టిక్ గ్లాసులతో నిండి ఉన్న మురుగు కాలువ



ఎస్సీ కాలనీ శివారులో ప్రధాన మురుగు కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారం

- పారిశుద్ధ్య చర్యల్లో విఫలమవుతున్న పంచాయతీ అధికారులు
- వ్యాపిస్తున్న వ్యాధులు

కందుకూరు రూరల్: మండలంలోని మాచవరం గ్రామంలో దుర్గంధం వెదజల్లుతోంది. ఎక్కడ మురుగు అక్కడే పేరుకుపోయి దోమలకు అవాస కేంద్రాలకు మారాయి. పంచాయతీల్లో ఏడాదిలో ఒక్క సారి కూడా పట్టించుకోని అధికారులు, సిబ్బందిని అంతా ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం గ్రామంలో పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంలో ఉన్న శ్రద్ధ పారిశుద్ధ్య నిర్వహణపై చూపించడం లేదు. దీంతో ప్రతి కాలువలో మురుగు పేరుకుపోయింది. మీ సేవ సమీపంలోని మురుగు కాలవలో చెత్తాచెదారం వేయడంతో కాలువ నిండిపోయింది. అదే విధంగా రోడ్డు దాటే సమయంలో మురుగు పారుదలకు తూము వేకపోవడంతో రోడ్డు మీదే మురుగు నీరు పారుతోంది. అదే విధంగా ఎస్సీ కాలనీకి వెళ్లే రోడ్డు ప్రధాన మురుగు కాలువలో ప్లాస్టింగ్ డబ్బాలు, గ్లాసులతో నిండిపోయింది. పక్కనే బెల్టు షాపు ఉండడంతో ప్లాస్టిక్ గ్లాసులతో కాలువ దర్శనమిస్తోంది. రెడ్డి పాలెం, ఎస్సీ కాలనీలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఈ కాలువలు దోమలకు అవాస కేంద్రాలుగా మారాయి. దోమల దాటికి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. గతంలో సంక్రాంతి పండుగకు సుదూర ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు వచ్చినప్పుడు గ్రామలు పరిశుభ్రంగా ఉండేవి. రోడ్లకు ఇరువైపులా బ్లీచింగ్ చల్లి పండుగ వాతావరణం కనిపిసేంది. కానీ ఈ ఏడాది కూటమి ప్రభుత్వంలో పారిశుద్ధ్యం గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ప్రధాన మురుగు కాలువలు దుర్వాసన వెదజల్లుతోంది. పంచాయతీ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుండడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. పండుకు గ్రామాలకు వచ్చి వ్యాధులతో తిరిగి వెళ్లే పరిస్థితి నెలకొంది. కనీసం బ్లీచింగ్ కూడా చల్లే పరిస్థితిలో అధికారులు లేరంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.



మురుగు పారుదలకు తూము ఏర్పాటు చేయకపోవడంతో రోడ్డుపై ఇలా..

క్రీడల్లో గెలుపు, ఓటములు సహజం

కనిగిరి రూరల్: క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి అన్నారు. మండలంలోని చాకిరాలలో చాకిరాల యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు గురువారం బహుమతులను అందించారు. ఎంపీపీ డి. ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ప్రథమ బహుమతి (ఇంద్ర లెవన్), ద్వితీయ (తుమ్మగుంట టీం), తృతీయ(శంఖవరం టీం) బహుమతులను లక్ష్మీ నారాయణ, మోరా శ్రీనివాసుల రెడ్డి, ఆర్‌డీ అరవిందా లూకా (సర్పంచ్)లు బహూకరించారు. బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా జి. అజిత్, బెస్ట్ బౌలర్‌గా నారాయణ నిలిచారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఆవుల భాస్కర్‌రెడ్డి, చాకిరాల యూత్ నాయకులు విశాల్, ఎబినేజర్, అశోక్, కిట్టు, నహోమ్, సరోన్, అవినాష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



ప్రథమ బహుమతి గెలుచుకున్న కూచిపూడి లయన్స్ టీం

క్రికెట్ విజేత కూచిపూడి లయన్స్

మర్రిపూడి: సంక్రాంతి సందర్భంగా మండలంలోని కూచిపూడి గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి కూచిపూడి మేగా క్రికెట్‌టోర్నమెంట్ సీజన్ 6లో కూచిపూడి లయన్స్ టీమ్ విజేతగా నిలిచి కప్‌ను సొంతం చేసుకుంది. కూచిపూడి లయన్స్ టీమ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుని, 10 ఓవర్లలో 87 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గుడిపాటు టీమ్ 10 ఓవర్లులో 8 వికెట్లు కోల్పోయి 62 పరుగులు చేసింది. ద్వితీయ స్థానాన్ని గుడిపాటి టీమ్ దక్కించుకోగా.. తృతీయ బహుమతిని అయ్యపరాజుపాలెం టీం గెలుచుకుంది. మ్యాన్‌ఆఫద సిరీస్‌ను బోద మధు గెలుచుకున్నాడు. ప్రథమ విజేతగా నిలిచిన టీంకు కప్‌ను గూడలి కష్ణచైతన్య, సిద్దయ్య బహూకరించగా, రూ. 18,116లు నగదును ఉండెల శ్రీరాములు రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. రూ. 12,116 ద్వితీయ బహుమతిని చెంచిరెడ్డిపల్లి యూత్ ఫోర్స్ సభ్యులు అందజేశారు. రూ. 8 వేల తృతీయ బహుమతిని పాతపాటి మదనగోపాల్ రెడ్డి అందజేశారు.

విజేతలకు బహుమతుల అందజేత

పీసీపల్లి: స్థానిక వైఎస్సార్ సెంటర్లో మండల స్థాయి నిర్వహించిన వాలీబాల్ పోటీల విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి హనుమంతుడుపాడు మండలానికి చెందిన దాత మాదాసు రమేష్ రూ. 20000 అందజేశారు. రెండో ప్రైజు గెలుపొందిందిన వారికి పీసీ పల్లికి చెందిన బండారు రాజు రూ. 13000 అందజేశారు. మూడో బహుమతి బీవైసీ కనిగిరి గెలుపొందగా వీరికి జంపని రమణారెడ్డి రూ. 7000 అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని వ్యాపారవేత్త కడప ఓబుల్ రెడ్డి అన్నారు. వేముల రామయ్య, పులి ప్రతాపు, మూల సత్తిరెడ్డి, రమేషు, జోసెఫ్, ఎరుకుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



గెలుపొందిన విజేతలతో నిర్వాహకులు

కాలిబాటల ద్వారా అధిక దిగుబడులు



కట్టకిందపల్లెలో వరిపైరును పరిశీలిస్తున్న ఏఓ రాధ



ఉప్పలపాడులో రైతులకు సూచనలిస్తున్న ఏఓ సంపత్‌కుమార్

సీఎస్‌పురం(పామూరు): వరిసాగులో ఉత్తరం, దక్షిణం కాలిబాటలు తీయడం ద్వారా గాలి, వెలుతురు తగిలి పురుగులు, తెగుళ్ల ఉధృతి తగ్గి 10 నుంచి 15 శాతం అధిక దిగుబడులు వస్తాయని ఏఓ బి.సంపత్‌కుమార్ అన్నారు. మండలంలోని ఉప్పలపాడు, అరివేముల గ్రామాల్లో గురువారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వరి నారుమళ్లు, వరినాట్లు, జొన్న, ఉలవ పైర్లను పరిశీలించారు. ఏఓ మాట్లాడుతూ వరి నాటే సందర్భంలో కొనలు తుంచి నాటడంవల్ల కాండం తొలిచే పురుగును సమర్థవంతంగా నివారించవచ్చన్నారు. రైతులు రసాయన ఎరువులతో పాటు జీవన ఎరువులు, సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. వరి పైర్లను ఆశించే తెగుళ్లను వివరించి నివారణ పద్ధతులను రైతులకు సూచించారు. పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి, ఏఈఓ పావలి శ్రీనివాసులు, వీఏఏలు వెంకటరెడ్డి, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: రైతులు సస్యరక్షణ చర్యలు పాటించి అధిక దిగుబడులను పొందాలని ఏడీఏ ఇ. వెంకట రమణ అన్నారు. మండలంలోని తుమ్మగుంట, చల్లగిరిగిల రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఏడీఏ, వ్యవసాయ అధికారులు, సిబ్బంది కంది, బొబ్బర్లు ఇతర పంటలను పరిశీలించారు. మందులను సరైన మోతాదులో వాడుకోవాలన్నారు. వ్యవసాయ అధికారి పి. జోత్స్న, మహబూబ్ ప్యారీ, నజ్మ, రమ్య పాల్గొన్నారు.



కనిగిరి: మాట్లాడుతున్న వెంకట రమణ

తెగుళ్లతో జాగ్రత్త

పామూరు: రైతులు వరిపైరును ఆశించే తెగుళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి కంచం రాధ అన్నారు. తూర్పుకట్టకిందపల్లె, ఇనిమెర్ల గ్రామాల్లో గురువారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పంట నమోదు ఆవశ్యకతను వివరించారు. వీఏఏలు యామిని, సుబ్బారావు, రైతులు పాల్గొన్నారు.

ఆరుగురిపై కేసు నమోదు

పామూరు: ఇవ్వాల్సిన నగదును అడిగిన క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో మొత్తం 7 మందికి గాయాలు కాగా దాడికి పాల్పడ్డ 6 మందిపై గురువారం కేసు నమోదుచేసినట్లు ఎస్సై టి.కిషోర్‌బాబు తెలిపారు. ఏకలవ్య కాలనీకి చెందిన దాసరి సుబ్బరాయుడు ద్వారా అదే కాలనీకి చెందిన దాసరి గంగయ్య రూ.1లక్ష అప్పుగా తీసుకున్నాడు. తిరిగి నగదును ఇవ్వాలని సుబ్బరాయుడు.. గంగయ్యను అడిగాడు. దీంతో గంగయ్య ఆయన కుమారులు, దాసరి సుబ్బరాయుడుతో పాటు 7 గురిపై దాడి చేశారు.

ఉత్తమ రైతుకు పురస్కారం



ఉత్తమ రైతుకు పురస్కారం అందిస్తున్న సంస్థ సభ్యులు

టంగుటూరు: పంట సాగులో నాణ్యమైన, అధిక దిగుబడి సాధించిన రైతుకి గ్రామ ఉత్తమ రైతు పురకారం బుధవారం లభించింది. 2023–24 పంట కాలానికి మండలం లోని జమ్ములపాలెం గ్రామంలో నాణ్యమైన పంట, పొగాకు పంటలో అధిక దిగుబడులు సాధించిన రాయపాటి కోటయ్య ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన గడ్డం సుబ్బారావు వ్యవసాయ కళాశాలలో అధ్యాపకులుగా పని చేస్తుంటాడు. ఆయన గడ్డం పుల్లయ్య మెమోరియల్ సంస్థను ఏర్పాటు చేసి కార్యక్రమం నిర్వహించారు.

విద్యుత్ శాఖ అధికారుల దాడులు



టంగుటూరులో వివరాలు వెల్లడిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

టంగుటూరు: విద్యుత్ చౌర్యం నేరమని ఈఈ హరి బాబు అన్నారు. టంగుటూరు సబ్ స్టేషన్ పరిధిలోని టంగుటూరు, అనంతవరం, ఆలకూరపాడు, రాయివారిపాలెం, పసుకుదురు, కేసుపాలెం గ్రామాల్లో విద్యుత్ శాఖ విజిలెన్సు అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. 161 మందికి రూ. 7.79 లక్షలు అపరాధ రుసుం విధించారు. సూపరింటెండెంట్ ఇంజినీర్ అల్బాన్సా, ఏఈ హైమావతి, డిప్యూటీ ఏఈ తోటా శ్రీకాంత్, పి. రంగారావు పాల్గొన్నారు.



పార్టీ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న గుంటక తిరుపతిరెడ్డి

వెలిగండ్లలో వైఎస్సార్ సీపీ క్యాలెండర్ ఆవిష్కరణ

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను పార్టీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు వెలిగండ్లలో జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి గురువారం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి సమష్టిగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందన్నారు. కూటమి సర్కార్ సూపర్ సిక్స్ పేరుతో రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేసిందన్నారు. రానున్నది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ యూత్ అధ్యక్షుడు తాతపూడి నాని, నాయకులు గంజి రవీంద్రారెడ్డి, ఎలిక రమణయ్య, ఎలికా నరేంద్ర, సర్పంచ్‌లు చిలకల నారాయణ రెడ్డి, తాతపుడి సురేష్ బాబు, గాలి తిరుపతిరెడ్డి, తోకల బాలయ్య, మాజీ ఏఎంసీ డైరెక్టర్ బొబ్బా వెంకటరెడ్డి, కుప్పనబోయిన వెంకట్రామయ్య, గోనా జేమ్స్, తమ్మినేని శివరాం రెడ్డి, ఆవుల నారాయణరెడ్డి, రాయల్ అంజి, తదితరులు పాల్గొన్నారు.



పామూరులో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ

పామూరు: వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌లను స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. మాజీ మండల అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ షేక్ సెంట్రింగ్ చాంద్ బాషా, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, కోఆప్షన్ షేక్ నాయబ్ రసూల్, గట్లా విజయభాస్కర్ రెడ్డి, ఇర్రి క్రిష్ణారెడ్డి, జి.గోవిందయ్య, పాలేటి ప్రేమ్‌కుమార్, గడ్డం వెంకట నారాయణరెడ్డి, సర్పంచ్ గోవర్ధనరాధాకృష్ణ, పిడికిటి వెంకటనారాయణ, రసూల్, దండు నారాయణరెడ్డి, చల్లా నారాయణ, గిరిబాబు, పి.బాల సిద్దయ్య, చెనికల వెంగళరావు, రసూల్‌ఖాన్, షేక్.కాలేషా, బి.రాజు, కె. లక్ష్మీనారాయణరెడ్డి, ఉడుముల ఆదినారాయణ, షేక్ రసూల్ పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయిక



ఆత్మీయ కలయికలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మిత్రులు

కొండపి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మీడియెట్ (1996–98) బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ కలయిక గురువారం కొండపిలో జరిగింది. పూర్వ విద్యార్థులు గత స్మృతులు పంచుకున్నారు. రాబోయే రోజుల్లో మిత్ర బృందం మళ్లీ సమావేశం అయినప్పుడు తీసుకోవాల్సిన నిర్ణయాలు చర్చించుకున్నారు. తమ జ్ఞాపకాలు పదిల పరిచ్చుకునేందుకు అలా నాటి మిత్రులు ఫొటోలు దిగారు. రాము, వేణు, రాఘవేంద్ర శర్మ, బాష, మస్తాన్, మాలకొండయ్య, రెడ్డి, గంగయ్య పాల్గొన్నారు

ఆకర్షణీయంగా బొమ్మల కొలువు



బొమ్మల కొలువులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన దశావతార మూర్తులు

పామూరు: బొమ్మల కొలువు, ముగ్గులు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షుడు, వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థాన చైర్మన్ యేల్చూరి బాలకొండలరావు అన్నారు. స్థానిక వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయంలో గురువారం ముక్కనుమ సందర్భంగా బొమ్మలకొలువు నిర్వహించారు. దశావతార మూర్తుల బొమ్మల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బొమ్మల కొలువులో విజేతలకు, బుధవారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు గురువారం బహుమతులు అందించారు. సేగు క్రిష్ణయ్య, దరిశి మస్తాన్‌రావు, పలువురు, వాసవీక్లబ్స్ సభ్యులు, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఆలయ చైర్మన్